మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం...

## ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలు

ఆదివారం | 10 | మే | 2026 | పేజీలు : 12


## విశాఖకు గ్లాస్ బ్రిడ్జి ప్రధాన ఆకర్షణ



**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** కైలాసగిరి కొండపై ఇటీవల ప్రారంభించిన గ్లాస్ బ్రిడ్జిను మంత్రి పి నారాయణ సందర్శించారు. శనివారం ఉదయం కైలాసగిరి పై త్రిశూల్ ను ప్రారంభించిన తర్వాత విఎంఆర్డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ గ్లాస్ బ్రిడ్జి గురించి మంత్రి కి వివరించారు. దీంతో అత్యంత ప్రజా ఆదరణ పొందిన గ్లాస్ బ్రిడ్జి ను ఆయన సందర్శించారు. ఆయనతో పాటు ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు , ఎమ్మెల్యే లు విష్ణు కుమార్ రాజు ,బండారు సత్య నారాయణ మూర్తి, లోకం మాధవి , గ్రంధాల యు సంస్థ చైర్మన్ సతీష్ , వి ఎంఆర్డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ గ్లాస్ బ్రిడ్జి పై కొంత సమయం గడిపారు. గ్లాస్ బ్రిడ్జి నగర పర్యాటకులను మరింత ఆకట్టుకుంటుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## విజయ్ అనే నేను...!!

### - సీఎంగా విజయ్..నేడు పట్టాభిషేకం



**చెన్నై. స్పెషల్ కరస్పాండెంట్ , మే 09 ( మనం న్యూస్ ) :** దశాబ్దాల ద్రావిడ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మారుస్తూ, తమిళనాడు రాజకీయ గగనతలంపై సరికొత్త ధ్రువతార ఉదయించింది. తమిళగ వెట్రి కళగం (టీవీకే ) అధినేత, ప్రజాకర్షక నాయకుడు విజయ్ ఆదివారం తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గవర్నర్ ఆర్.ఎన్. రవి నుంచి అధికారిక ఆహ్వానం అందడంతో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెరపడటమే కాకుండా, ఒక నూతన పరిపాలనా యుగానికి నాంది పలికినట్లయింది. రాజభవన్ ఆమోదముద్ర.. సంఖ్యాబలంతో పటిష్టమైన టీవీకే శాసనసభలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న పార్టీగా అవతరించినప్పటికీ, స్పష్టమైన మెజారిటీకి స్వల్ప దూరంలో నిలిచిన టీవీకేకు అనూహ్య మద్దతు లభించింది. విసికె (విదుతలై చిరుతైగల్ కట్చి) మరియు ఐ యు ఎం ఎల్ (ఇండియన్ యూనియన్ ము..

### గంజాయి నిర్మూలన, నేరాల నియంత్రణకు

## విజయనగరం పోలీసుల ప్రత్యేక చర్యలు

- జిల్లాలో భారీ స్థాయిలో 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్స్
- 600 ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు..30 మోటారు సైకిళ్లు సీజ్




2వ పేజీలో

**విజయనగరం , మే 09 ( మనం న్యూస్ ) :** జిల్లాలో గంజాయి నిర్మూలన, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా విజయనగరం జిల్లా పోలీసులు భారీ స్థాయిలో "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్స్ నిర్వహించారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ,ఐజీపీ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఐశ్రీశ్రీ ఉత్తర్వుల మేరకు మే



## లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్





2వ పేజీలో



2వ పేజీలో

## మెట్రోపై రీ సర్వే

# విజయనగరం పోలీసుల ప్రత్యేక చర్యలు

**ఒకటి తరువాయి**

9వ తేదీ తెల్లవారుజామున జిల్లాలో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో ప్రజల రక్షణ, భద్రత, గంజాయి నిర్మూలన, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడం, అనుమానిత వ్యక్తులపై నిఘా ప్రధాన లక్ష్యాలుగా పోలీసులు పేర్కొన్నారు. బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో గజపతినగరం పోలీస్ స్టేషన్‌కు చెందిన పురిటిపెంట గ్రామం, మామిడిబంద కాలనీలలో గజపతినగరం సీఐ ఎస్. సన్యాసినాయుడు ఆధ్వర్యంలో సుమారు 50 మంది పోలీసులు, ఈగల్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 350 ఇళ్లలో తనిఖీలు చేపట్టడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లోనూ పరిశీలనలు నిర్వహించారు. అపరిచిత వ్యక్తుల వివరాలను సేకరించి, వారి వేలిముద్రలను ఆధునిక ఎంఎస్‌సీడీ పరికరాలతో పరిశీలించారు. అలాగే వాహనాల పత్రాలను తనిఖీ చేసి, రికార్డులు సక్రమంగా లేని 16 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుమానితులు పారిపోయే అవకాశమున్న మార్గాలను ముందుగానే దిగ్బంధనం చేసి ఆపరేషన్ నిర్వహించడం విశేషం. ఇక చీపురుపల్లి సబ్ డివిజన్ పరిధిలో చీపురుపల్లి డీఎస్పీ ఎస్. రాఘువులు ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీ, రామాంజనేయ కాలనీలలో సుమారు 250 ఇళ్లలో సోదాలు చేపట్టారు. 50 మంది పోలీసు అధికారులు, ఈగల్ సిబ్బంది పాల్గొన్న ఈ తనిఖీల్లో అపరిచితుల వివరాలు సేకరించడంతో పాటు వారి వేలిముద్రలను ప్రత్యేక పరికరాలతో పరిశీలించారు. వాహనాల రికార్డులను తనిఖీ చేసి, పత్రాలు లేని 15 మోటారు సైకిళ్లను సీజ్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఆపరేషన్లలో ఎటువంటి గంజాయి, నాటుసారా లేదా ఇతర నిషేధిత వస్తువులు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమైన అధికారులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు, మహిళల రక్షణ చట్టాలు, రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యాంటి డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే 1972, డయల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు భవిష్యత్తులో కూడా జిల్లాలోని మరిన్ని ప్రాంతాల్లో ఆకస్మికంగా "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్స్ నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డీఎస్పీ ఎస్. రాఘువులు, గజపతినగరం సీఐ ఎస్. సన్యాసినాయుడు, చీపురుపల్లి సీఐ శంకరరావు, పలువురు ఎస్ఐలు, ఈగల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు



**ఆనందపురం , మే 09 ( మనం న్యూస్ ) :** మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు వద్ద ఉన్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని క్షేత్రపాలకుడు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 12వ తేదీ మంగళ వారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు స్వామివారికి పంచామృ తాభిషేకం నిర్వహించనున్నారు. అనంతరం చందనంతో ప్రత్యేక అలంకరణ, సింధూరార్చన, నాగవల్లి దళార్చన, పుష్పార్చన తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. తరువాత నీరాజనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు తెలిపారు. అలాగే భక్తుల ఆధ్యాత్మిక ఉల్లాసం కోసం గొర్లె సూర్యనారాయణ మాష్టారు బృందం ఆధ్వర్యంలో భక్తి గీతాల కచేరి, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు పిల్లా సూరిబాబు, కార్యదర్శి నాగోతి తాతారావు,ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ కోరారు.

# మెట్రోపై రీ సర్వే

- వచ్చే నెలాఖరుకు పూర్తి
- కేంద్రానికి మళ్లీ డీపీఆర్ సమర్పిస్తాం
- ఏడు మాస్టర్‌ప్లాన్
- రహదారుల్లో మూడు పూర్తి
- వీఎంఆర్‌డీఏ మాస్టర్‌ప్లాన్ నేడు ఖరారు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ

**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** అభివృద్ధి చెందిన అన్ని నగరాల్లో వాహనాల కాలుష్యం తగ్గించడానికి మెట్రో రైలు ప్రాజెక్టులు ఉన్నాయని, విశాఖపట్నానికి కూడా మెట్రో రైలు వస్తుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు. సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుపై మరోసారి సర్వే చేయాలని కేంద్రం ఆదేశించిందని, ఆ మేరకు రీసర్వే జరుగుతోందన్నారు. వచ్చే నెలాఖరుకు ఇది పూర్తవుతుందని, అప్పుడు కేంద్రానికి డీపీఆర్ సమర్పించి, అనుమతులు తీసుకుంటామన్నారు. భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానం చేస్తూ వీఎంఆర్‌డీఏ చేపట్టిన ఏడు మాస్టర్ ప్లాన్ రహదారుల్లో మూడు పూర్తయ్యాయని, మిగిలినవి కూడా త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. భోగాపురం వరకు బీచ్ కారిడార్ కూడా వస్తుందన్నారు. వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌పై శనివారం సమీక్షించామని, ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన అభ్యంతరాల్లో 90 శాతం పరిష్కరించామన్నారు. మిగిలిన 10 శాతం చేయడానికి వీలుకాదని స్పష్టం చేశామన్నారు. ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబులు ప్రస్తుతం నగరంలో లేరని, అందుకని వారి అభిప్రాయాలు తీసుకోవలసి ఉందన్నారు. విజయవాడలో ఆదివారం జరిగే సీఆర్‌డీఏ సమావేశంలో వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్-2041పై పూర్తి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# విజయనగరంలో విద్యార్థుల నమోదు ప్రత్యేక డ్రైవ్ విజయవంతం



**విజయనగరం , మే 09 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంపొందించేందుకు విజయనగరం పట్టణంలో ప్రత్యేక నమోదు డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి యు. మాణిక్యం నాయుడు మరియు ఉప విద్యాశాఖాధికారి కె. వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధి కారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని గ్రామాలు, కాలనీలు సందర్శించి తల్లిదండ్రులను చైతన్య పరిచారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, 5 సంవత్సరాలు పూర్తి చేసిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా చేర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య వంటి సౌకర్యాలపై అవగాహన కల్పించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు.నమోదు డ్రైవ్‌లో భాగంగా క్రింది పాఠశాలల్లో విద్యార్థులు కొత్తగా చేరారు. ఎంఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల - 3 మంది, ఎంపీఎల్ఎస్ రాజీవ్‌నగర్ కాలనీ - 4 మంది, ఎంపీఎల్ఎస్ శ్రమఫల - 2 మంది,ఎంజేపీ పాఠశాల, లంకవీధి - 2 మంది, ఎంపీఎల్ఎస్ ఎరుకలపేట - 5 మంది,ఎంపీపీఎస్ ధర్మపురి - 4 మంది,జెడ్పీహెచ్ఎస్ ధర్మపురి - 4 మంది, ప్రభుత్వ సంస్కృత హైస్కూల్ - 6 మందిమొత్తం 30 మంది విద్యార్థులు ఈ నమోదు డ్రైవ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. వీరిలో 8 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు మారి చేరడం విశేషం.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి యు. మాణిక్యం నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నమోదు డ్రైవ్‌ను విజయవంతం చేసిన మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు.

# లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్

**ఒకటి తరువాయి**

**సింహాచలం , మే 09 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ నేడు సింహాచలంలోని శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు ఆదేశాల మేరకు,సహాయ కార్యనిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావు . ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు కమిషనర్ కి స్వాగతం పలికారు.రాష్ట్ర సమాచార కమిషనర్ ముందుగా ఆలయంలోని అత్యంత మహిమాన్వితమైన కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనానంతరం ఆలయ అధికారులు .రాష్ట్ర సమాచార కమిషనర్ కి శేష వస్త్రంతో సత్కరించారు. వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# జిల్లా నాగవంశం సంక్షేమ సంఘం నూతన కమిటి ఏర్పాటు



**భీమునిపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** నాగవంశం రాష్ట్ర అడ్ హాక్ కమిటి సబ్యులు, విశాఖ జిల్లా నాగవంశం పెద్దలు కంటుభుక్త రామానాయుడు, గాదు వెయటప్పుడు, కంటుబోతు రాంబాబు, నింగిబోతు జనార్ధన్, బుగత నర్సింగరావు ల సమక్షంలో విశాఖ జిల్లా నాగవంశం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. స్థానిక బి జాగ్ హోటల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిటీ అధ్యక్షులు ముని మోహన కృష్ణను, ప్రధాన కార్యదర్శిగా నల్లి రవికిరణ్, కోశాధికారి గా మొకర సన్ని బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాబోయే రోజుల్లో 35 మందితో పూర్తిస్తాయి జిల్లా కమిటీని ఏర్పాటు చేసి నాగవంశంను బీసీ డి నుంచి బీసీ - ఏ కు మార్చేందుకు కార్యచరణను రూపొందించుకుంటామని సమావేశంలో పాల్గొన్న నాగవంశం నాయకులు తెలియ జేసారు. ఈ సమావేశంలో నాగవంశం పెద్దలు రాంభక్త కన్నారావు, చిలకా నర్సింగరావు, కనకల సన్యాసి నాయుడు, గాదు సన్యాసి నాయుడు, అప్పికొండ కుమార్, కంటుభుక్త ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కైలాసగిరి పై దివిస్ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు



**భీమునిపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** కైలాసగిరి పై సందర్శకులు సౌకర్యార్థం దివిస్ ఆధ్వర్యంలో గంటకు 250 లీటర్లు సామర్థ్యం కలిగిన ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేసారు. రూ 8,02,500 ఈ ఆర్వో ప్లాంట్ ను కైలాసగిరి త్రిశూలం సమీపం లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిధులు మంత్రి పి.నారయణ, మంత్రి కె. శ్రీనివాస్, ఎమ్మెల్యే బి. సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్యే లోకం మాధవి, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, ఎమ్మెల్సీ వి చిరంజీవి, ఎంపీ కే. సత్యనారాయణ, వి ఎమ్మార్ డియే చైర్మన్, వి. ప్రణవ్ గోపాల్, వి ఎమ్మార్ డియే కమిష నర్ ఎన్.తేజ్ భరత్ లు సంయు క్తంగా శనివారం ప్రారంభిం చారు. ఈ కార్య క్రమం లో దివిస్ జి ఎం వై ఎస్ కోటేశ్వర రావు,డిప్యూటీ జనరల్ మేనేజర్ పి. జగదీష్, సిఎస్సార్ మేనేజర్ డి.సురేష్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.

## మండలంలో మెరుగైన పారిశుధ్యానికి చర్యలు : ఎంపీడీవో హేమసుందరరావు



**అనకాపల్లి / చీడికాడ , మే 09 ( మనం న్యూస్ ) :** మండలంలో పారిశుధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామని మెరుగైన పారిశుధ్యం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో వి హేమ సుందర రావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 16 పంచాయతీలకు స్వచ్ఛభారత్ లో భాగంగా 16 వరీక్షలు మంజూరయ్యాయని, త్వరలో వాటిని పంచాయతీలకు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇదే కాకుండా 80 డస్ట్ బిన్స్ వచ్చాయని అవి కూడా పంచాయతీ లకు కేటాయించడం జరుగుతుం దన్నారు. మండలంలో పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టామని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభించిన గంకల



**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** 48వ వార్డులో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని,గుడ్ మార్నింగ్ గంకలలో మాట ఇస్తే చేసి తీరుతామని 48వ వార్డు మాజీ కార్పొరేటర్, జీవీఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్,జీవీఎంసీ మాజీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవితా అప్పారావు యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం వార్డు లో గల బాపూజీ నగర్ లో ఉదయం నుంచి అధికారులతో పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా బాపూజీ నగర్ లో నిర్మాణం చేపడుతున్న మినీ ఫంక్షన్ హాల్ స్లాబ్ నిర్మాణం పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండవ అంతస్తు స్లాబ్ ఉన్న ఫంక్షన్ హాల్ పనులను వేగవంతం చేయాలని, మినీ ఫంక్షన్ హాలు లేక వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంట్రాక్టర్ కు సూచించారు.ఇందులో భాగంగా వార్డులో కొన్ని చోట్ల నిర్మాణం పనులు పరిశీలిం చారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి పనులతో వార్డులో కొత్త కళ సంతరించు కుందని,బాపూజీ నగర్ లో ఉ దయం నుంచి సాయంత్రం వరకు అధికారులతో పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను పరిశీలిం చడం జరిగిందని,గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని,గుడ్ మార్నింగ్ గంకలలో మాట ఇస్తే చేసి తీరుతా మన్నారు.బాపూజీ నగర్ లో మినీ ఫంక్షన్ హాల్ లేకపోవడంతో ప్రజలు శుభకార్యాలకు లక్షల రూపా యలు ఖర్చుపెట్టి ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్ లో శుభకార్యాలు చేసుకోవడం ఇబ్బంది గా మారిందని వచ్చిన ఫిర్యాదు మేరకు మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టడం జరుగు తుందని ఈ నిర్మాణం పూర్తి అయితే పేద ప్రజ ల ఇంట్లో శుభకార్యాలు ఈ మినీ ఫంక్షన్ హాల్ లో చేసుకోవ చ్చున్నారు. ఇటీవల ఫంక్షన్ హాల్ కు బోరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించడం జరుగు తుందని వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల పేర్కొన్నారు. బాపూజీ నగర్ సమస్యలపై పర్యటిం చి, జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి అభివృద్ధి పనులు చేపడుతున్న గంకల కవితా అప్పా రావు యాదవ్ కు బాపూజీ నగర్ ప్రజల అభినందనలు తెలిపారు.

# గ్రామాల్లో యధేచ్ఛగా బెల్టు షాపులు

- అయినా స్పందించని అధికారులు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు
- మామూళ్ల మత్తులో అధికారులు




**హుకుంపేట/ పాడేరు , మే 09 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ లో నిర్వహిస్తూ నెలనెల మామూలు తీసుకుంటున్న అధికారులు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపణలు బాటంగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా బెల్ట్ షాపులు పెట్టరాదని ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో అధికారులు మామూలుగా మత్తులో మునిగిపోయి గంటసాపులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారని విమర్శలు లేకపోలేదు.అల్లూరి జిల్లా హుకుంపేట మండలం ఉన్న గ్రామాల్లో యథేచ్ఛగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు.




ఈ విషయం సంబంధిత శాఖ సెబ్, పోలీసులకు తెలిసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. బెల్టుషాపుల నిర్వాహకుల వద్ద నుంచి నెలవారి మామూళ్లు అధికారులు తీసుకున్నట్లు సమాచారం. మండలంలో 33 పంచాయతీ లో ఉన్న గ్రామాలకు నిత్యం ఎక్కువగా లో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో దేవుడి పాటతో వేలం పాటలు నిర్వహించి బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. బెల్టు షాపు నిర్వాహకులు క్వార్టర్ బాటిల్కు ఎఆర్పీ కంటే అదనంగా రూ.10 తీసుకుని వారికి కావాల్సినంత మద్యాన్ని ఇస్తున్నారు. హుకుంపేట మోదమాంబ వైన్ షాప్ దగ్గర బొలెరో ఏపీ 39 ఏ ఈ 7979 బొలెరో వాహనం లో శుక్రవారం సాయంత్రం 7.50 సమయం లోడ్ చేస్తుండగా స్థానిక పోలీసులకు , ఎక్సైజ్ సి ఐ వారికి స్థానిక పాత్రికేయు లు ఫోన్ ద్వారా సంచారం అందించిన పట్టించుకోకపోవడం గమనార్హం,

## కందుల నాగరాజు కు “తెలుగు శక్తి “ శుభాకాంక్షలు



**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, విశాఖపట్నం పాలకవర్గం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కందుల నాగరాజు ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ శనివారం ఉదయం శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో కలిసి ఆయన శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ విశాఖపట్నంలోని ప్రధాని పర్యటక ప్రదేశాలతో ఈ ఆలయాన్ని అనుసంధానం చేసి ప్రత్యేక ప్యాకేజీలు తీసుకురావడం ద్వారా భక్తులు సంఖ్యను పెంచవచ్చని అన్నారు. ఆన్లైన్ సేవలను బలోపేతం చేసి భక్తులు ఎక్కడి నుంచైనా సేవలు పొందేలా చూడాలని అలాగే ఆలయం చుట్టుపక్కల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతం తీర్చిదిద్ది నిరంతరం నిర్వహణ చేపట్టాలని రామ్ సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించడానికి చుట్టుపక్కల ప్రాంతంలో శాశ్వత పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ చర్యల ద్వారా నిత్యం వేలాది మంది భక్తులను ఆకర్షించి, ఈ క్షేత్రాన్ని మరింత పవిత్రంగా, భక్తులకు సౌకర్యవంతంగా మార్చవచ్చని అన్నారు.

## మర్రిబండ జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### నిద్రమత్తులో డ్రైవింగ్‌తో మీడియన్‌ను ఢీకొట్టిన కారు.. సౌర స్తంభం కూలి మహిళకు గాయాలు

**అనకాపల్లి , మే 09 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లాలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. విశాఖపట్నం నగరంలోని అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబంలోని ఏడుగురు సభ్యులు, వారిలో నూతన వధూవరులు కూడా ఉండగా, వివాహానంతరం అన్నవరం దేవస్థానానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అక్కయ్యపాలెంలో నిన్న జరిగిన వివాహ కార్యక్రమం అనంతరం, కుటుంబ సభ్యులు AP39DP 8858 నంబరు గల ఎర్టిగా కారులో శనివారం ఉదయం అన్నవరం ఆలయానికి బయలుదేరారు. వీరు జాతీయ రహదారి-16 పై మర్రిబండ జంక్షన్ వద్దకు చేరుకున్న సమయంలో, కారు డ్రైవర్ నిద్రమత్తు మరియు నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల అదుపు తప్పి రోడ్డు మధ్యలో ఉన్న మీడియన్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదం ప్రభావంతో అక్కడ ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ స్తంభం కూలిపోయింది. ఆ స్తంభానికి అమర్చిన సౌర పరికరాల పెట్టె జంక్షన్ దాటుతున్న ఒక మహిళా పాదచారిపై పడటంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ తల్లికి కాలు విరగగా, మిగిలిన ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని అనకాపల్లిలోని ఎన్‌టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

**ఆనందపురం, మే 09 ( మనం న్యూస్ ) :** పద్మనాభం మండలం నేరెళ్లవలస గ్రామంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు ఆధ్వర్యంలో రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించి రైతులకు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమం లో పాల్గొన్న డిప్యూటీ తహశీల్దార్ కె. చంద్ర శేఖర్ మాట్లాడుతూ నేరెళ్లవలస గ్రామానికి చెందిన మొత్తం 933 పాసు పుస్తకాలలో ప్రస్తుతం వచ్చిన 390 పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో రీ సర్వే పూర్తయి పంపిణీ చేసిన పాసుపుస్తకాల స్థానం లో ఇప్పుడు రాజముద్రతో, నాణ్యత ప్రమా ణాలకు అనుగుణంగా రూపొందించిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజే స్తున్నామని పేర్కొన్నారు. రైతులు కేవైసీ ప్రక్రియ పూర్తి చేసి అధికారులకు సహకరించి పాసు పుస్తకాలను తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో మాజీ



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఫోటోలతో పంపిణీ చేసిన పాసుపుస్తకాల స్థానంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో రూపొందించిన నూతన పాసుపుస్తకాలనుట రైతులకు అందజేస్తోందన్నారు. ప్రభుత్వం రెవెన్యూ విధానాలకు అనుగుణంగా పారదర్శకంగా వ్యవహరిస్తోందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో శిధిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంక్, సీసీ రోడ్లు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల నాయకులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌డీటీ శ్రీనివాసరావు, ఆర్ఐ శ్యామల, రెవెన్యూ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, మాజీ ఎంపీపీ కాళ్ల నగేష్ కుమార్, మాజీ కాశిరెడ్డి దామోదరరావు, రామరాజు, రాష్ట్ర కాపు డైరెక్టర్ కురిమిన లీలావతి, పీఏసీఎస్ డైరెక్టర్లు కారుకొండ అప్పలనాయుడు, జుత్తాడ గణేష్, మొకర అప్పలనాయుడు, ఏఎంసీ డైరెక్టర్ ఓళ్ళ నందిని, ఆవాల గంగరాజు, పద్మనాభం ఎంపీటీసీ ఎర్నానాయుడు, గెద్ద ప్రసాద్, కారుకొండ కృష్ణప్పుడు, రేవల్ల సూర్యనారాయణ, కోట్యాన చంద్రరావు, రేవల్ల రాంబాబు, ఈగల శ్రీరామమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు ఆర్.ఏ.యన్.మూర్తి, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జల వనరుల సంరక్షణ మనందరి బాధ్యత

**ఆనందపురం , మే 09 ( మనం న్యూస్ ) :** భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జల వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. పద్మనాభం మండలం రెడ్డిపల్లి అగ్రహారం గ్రామంలో నిర్వహించిన “ఉన్నత భారత్ అభియాన్” కార్యక్రమంలో భాగంగా గాయత్రి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో “జలధార” కార్యక్రమంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు బోని గణేష్ మాట్లాడుతూ భూమి వాతావరణ వ్యవస్థలో పంచభూతాల సంరక్షణ అత్యంత కీలకమని తెలిపారు. ప్రకృతి సమతుల్యతను కాపాడుకుంటేనే భూమిపై ప్రాణికోటి మనుగడ కొనసాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా నీటి వనరులను సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలు పెంపొందుతాయని, చెరువుల పరిరక్షణ అందరి సామూహిక బాధ్యతగా భావించాలని సూచించారు. “చెరువు పని కూలీ కోసం కాదు.. భవిష్యత్తు కోసం” అనే భావనతో ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చెరువుల పూడికతీత, నీటి నిల్వల పెంపు వంటి కార్యక్రమాలు భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. అలాగే




జీవితంలోని ముఖ్యమైన సందర్భాల్లో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని, వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. సత్యనారాయణ, వీఆర్పీ శ్రీను, వేతనదారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సమాయత్తం..

### అధికారులు, క్లాప్ వాహనాల డ్రైవర్లతో జీవీఎంసీ కమిషనర్ సమావేశాలు

**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** స్వచ్ఛ సర్వేక్షణ్-2026కు జీవీఎంసీ సమాయత్తం అవుతోంది. కమిషనర్ కేతన్‌గార్గ్ రెండు రోజుల క్రితం ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి పారిశుధ్యం మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. రోడ్లపై చెత్త కనిపించకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. తాజాగా క్లాప్ వాహనాల పనితీరుపై కూడా కమిషనర్ దృష్టిసారించారు. క్లాప్ వాహనాల డ్రైవర్లు, సూపర్‌వైజర్లతో శుక్రవారం సమావేశం ఏర్పాటుచేశారు. క్లాప్ వాహనాలు తమ పరిధిలో మొక్కుబడిగా తిరిగి వచ్చేస్తున్నాయని, చెత్త ఇవ్వని ఇళ్లకు సిబ్బంది వెళ్లి అడగడం లేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇకపై వాహనాలు విధిగా తమకు కేటాయించిన ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను వాహనం వద్దకు తెచ్చి ఇచ్చేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలా చేయడం ద్వారా ప్రజలు చెత్తను రోడ్లపైన, గెడ్డల్లోనూ వేయకుండా నిలువరించడానికి అవకాశం ఉంటుందని క్లాప్ వాహనాల సిబ్బందికి వివరించారు. పారిశుధ్య నిర్వహణ మెరుగుపడితే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో నగరానికి మంచి ర్యాంకు వచ్చేందుకు అవకాశం కలుగుతుందని, అందుకు అందరూ తమ వంతు బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని కోరారు.

విశ్వనాధుల దినకర్ ఆధ్వర్యంలో

# ఘనంగా గణబాబు జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** టిడిపి జనసేన బిజెపి కో–ఆర్డినేటర్ విశ్వనాధుల దినకర్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య విశ్వనాధుల దినకర్ సేవా కార్యక్రమాలతో పారిశ్రామిక ప్రాంతంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు ప్రముఖ పుణ్యక్షేత్ర మైన సింహాచలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేయించి గణబాబు ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు అనంతరం.. కోరమండల్ గేట్ దగ్గర ఉన్న అన్నా క్యాంటీన్ గాజువాక డిపో వద్ద ఉన్న అన్న క్యాంటీన్లో ఉదయం, మధ్యాహ్నం,రాత్రి, భోజనం కార్యక్రమం అలాగే హిమాచల్ నగర్ ,కోరమాండల్ గేటు వద్ద మజ్జిగ చలివేంద్రం హాస్పిటల్లో ఉన్న రోగులకు పళ్ళు బ్రెడ్లు జీవీఎంసీ పరిశుభ్రత కార్మికులకు వస్త్రాలు విశ్వనాధుల దినకర్ ఆధ్వర్యంలో మరికొన్ని సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది గణబాబు తనయుడు మౌర్య సింహ సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గణబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వై గోపాల్ మిత్తిరెడ్డి శంకర్ పెద్దాడ పైడిరాజు వెంకట్రావు దేవరేశ్వరరావు ఆడారి శీను సతీష్ మల్ల రవి పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**పార్వతీపురం , మే 09 ( మనం న్యూస్ ) :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఆదేశాల మేరకు, జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీట్, సస్పెక్ట్, కేడి, లను స్టేషన్ కు పిలిపించి వారి ప్రస్తుత జీవన విధానం గురించి ఆరా తీసి, వారికి కౌన్సిలింగ్ ఇస్తూ మీపై పోలీస్ నిఘా ఎల్లప్పుడూ వుంటుంది అని హెచ్చరిస్తూ ఎటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు నిర్వహించకుండా సరి అయిన మంచి నడవడికతో జీవించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్,మైనర్ డ్రైవింగ్(స్పెషల్ డ్రైవ్)తనిఖీలు నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలపై విస్తృతంగా న్నారు హెల్మెట్ ధరించని వారికి సరి అయిన వాహన పత్రాలు లేనివారికి ఫైన్ లు వేయడం జరిగింది. ఆదే విదంగా అన్ని రకాల వాహన దారు



ల డ్రైవరు లందరును సమావేశపరిచి వారికి రోడ్డు భద్రతా నియమలును మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ డ్రైవర్లందరితో రోడ్డు భద్రతకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.నీలకంతాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అరికకోరిడి, చింతలకోరిడి వెంపటపురం గ్రామాలలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా చేపట్టడం జరిగింది, బహిరంగంగా మద్యం, గంజాయి సేవించడం, నాటుసారా తయారీ కేంద్రాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు, నేరాలు కట్టడికి డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.పార్వతీపురం మన్యం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది గస్తీ నిర్వహించి మహిళలపై నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో నిఘా వేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూస్తూ . అదేవిధంగా కాలేజీలు, రద్దీ ప్రాంతాలలో మహిళలకు విద్యార్థులకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి దాని వినియోగం గురించి వివరించారు.పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్ హెచ్ ఓ, సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రద్దీప్రాంతాలు మరియు గ్రామాలలో క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్,సైబర్ క్రైమ్, డ్రగ్స్, చైన్ స్నాచింగ్ దొంగతనాలు హెల్మెట్ మరియు రోడ్ భద్రతా నియమాలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## అనుమతుల్లేని కళాశాలల్లో పిల్లలను చేర్చొద్దు : డీఐఈవో వినోద్‌బాబు



**నర్సీపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** ఇంటర్మీడియట్ బోర్డు నుంచి అనుమతులు లేని కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలు చేపడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి (డీఐఈవో) మద్దిలి వినోద్‌బాబు ఒక ప్రకటనలో హెచ్చరించారు. డిఫెన్స్ అకాడమీ, ఐఐటీ అకాడమీ, నీట్ అకాడమీ పేర్లతో కొంతమంది విద్యా సంస్థలు నిర్వహిస్తూ ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు చేపడుతున్నట్టు తెలిసిందని, ఇటువంటి వాటిల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చే ర్పించవద్దని ఆయన సూచించారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు మంజూరు చేసిన కళాశాల కోడ్ ‘06’తో ప్రారంభమవుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటర్ మొదటి సంవత్సరంలో చేర్పించే ముందు సంబంధిత కళాశాలకు అనుమతి వుందా? లేదా? అన్నది నిర్ధారించుకోవాలని చెప్పారు.

# చోడవరం లో ‘బడి పిలుస్తోంది’ కార్యక్రమం

**చోడవరం, మే 09 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయుల చే నాణ్యమైన, నమ్మకమైన విద్యను అందించడంతో మెరుగైన ఫలితాలను సాధిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సింహాచలం తెలిపారు. ‘బడి పిలుస్తోంది’ ప్రభుత్వ కార్యక్రమం ద్వారా పాఠశా లల విద్యార్థుల నమోదు పెంచేందుకు శనివారం చోడవరంలో శివాలయం వీధి, తామర చెరువు వీధి, లక్ష్మీదేవి పేట తదితర ప్రాంతాలలో ఇంటిం టికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై అవగాహన కల్పించారు. ప్రైవేటు





పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం వలన విద్యార్థుల కు కలిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశా లల్లో చదివే విద్యార్థులు ఎక్కువగా ఐఐటి, పోటీ పరీక్షలు, ఉన్నత చదువులలో రాణిస్తున్నట్లు తెలిపారు. అధికార ప్రభుత్వాలు పాఠశాల విద్య పై శ్రద్ధ వహించి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ గుమ్మాల సత్య , సత్తిబాబు , సి.ఆర్. యమ్.టి నాయుడు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 15నూతన అడ్మిషన్లు పొందినట్లు తెలియజేశారు.

# భక్త జనసంద్రమైన సింహగిరి

**సింహాచలం , మే 09 ( మనం న్యూస్ ) :** సింహగిరి శనివారం భక్తజనసంద్రమైంది. రెండో శనివారం ప్రభుత్వ కార్యాలయాలకుసెలవు కావడం, శుక్రవారం రాత్రి,శనివారం వేకువజామున ముహూర్తాల్లో పెళ్లిళ్లు చేసుకున్న నవ వధూవరులు, వారి కుటుంబ సభ్యులు అప్పన్న దర్శనానికి తరలిరావడంతో కొండ కిటకిటలాడింది. కేశఖండనశాల, గంగధార, ప్రసాదాల విక్రయ కేంద్రాల వద్ద, అన్న ప్రసాద భవనం వద్ద భక్తుల సందడి కనిపించింది. దేవస్థానం ఈఓ జల్లేపల్లి వెంకటరావు స్వయంగా భక్తుల రద్దీని క్రమబద్ధీకరణకు నడుం బిగించి, సిబ్బందికి సమయానికి తగ్గట్టు సూచనలు ఇచ్చారు.



# ఆగండి..దాహం తీర్చుకోండి..ఆపై వెళ్లండి

## కొండెక్కిన కోడి.. ఎండలు, వడగాడ్పులతో తగ్గిన కోళ్ల ఉత్పత్తి

**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** దేశవ్యాప్తంగా రోజుల తరబడి కొనసాగుతున్న ఎండ తీవ్రత, వడగాడ్పులు పౌల్ట్రీ పరిశ్రమపై ప్రభావం చూపాయి. వేడి వాతావరణంతో కోళ్ల పెరుగుదల బాగా మందగించింది. రెండు కిలోలకు మించి బరువు పెరగడం లేదు. మార్కెట్ డిమాండ్‌కు తగినంతగా కోళ్ళు అందుబాటులో లేకపోవడంతో వారం రోజుల నుంచి కోడి మాంసం ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి.

నాలుగు రోజుల క్రితం కిలో స్కిన్‌లెస్ రూ.300 దాటింది. శనివారం నుంచి ఉత్తరాంధ్ర మార్కెట్‌లో కిలో రూ.330గా నిర్ణయించారు. ఆదివారం మార్కెట్‌లో ఇదే ధరకు విక్రయిస్తారు. ఏపీలోని అన్ని ప్రధాన మార్కెట్‌లలో చికెన్ ధరలు ఇదే మాదిరిగా ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నెలలో కిలో చికెన్ ధర రికార్డు స్థాయిలో రూ.356 వరకు వెళ్లింది. అయితే ఉత్పత్తి పెరగడంతో గత నెల రూ.230కు దిగివచ్చింది. అయితే ఎండల తీవ్రత వల్ల కోళ్ల ఉత్పత్తి తగ్గడం, మరోవైపు సముద్రంలో చేపల వేటపై నిషేధం ఉండడంతో మార్కెట్‌లో చికెన్‌కు డిమాండ్ పెరిగింది. ప్రస్తుత ధరలు ఇదే మాదిరిగా ఉంటాయి తప్ప పెరిగే అవకాశం లేదని బ్యాగ్ ప్రతినిధి టి.అప్పారావు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో చికెన్ ధరలు ఒకేలా ఉన్నాయని, ఎండ తీవ్రత తగ్గే వరకు ఫారాల్లో కోళ్లకు కొంత మేర డిమాండ్ ఉంటుందన్నారు.

## ధారేల మహిళల వినూత్న కార్యక్రమం

**మంచంగి పుట్టు , మే 09 ( మనం న్యూస్ ) :** మన్యం ప్రాంతంలో ఇటుకల పండుగ సందర్భంగా మహిళలు దారిన పోయే వాహనాలను నిలుపుదల చేసి డబ్బులు వసూలు చేయడం ఆనవాయితీ. తాజాగా దారిన పోయే వాహనాలను ఆపి మజ్జిగ ఇచ్చి శారద ఇచ్చి పంపుతున్న సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో చోటుచేసుకుంది. వేసవి ఎండలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ దారెల గ్రామ పెద్దలు మహిళలు కలసి కిలగడ నాలుగు రోడ్ల జంక్షన్ కూడలి వద్ద గ్రామస్తులు అందరూ సమిష్టి కృషితో ఎవరికి వారు తోచినంత ఆర్థిక సహకారం అందిస్తూ కొందరు దాతల సాయంతో ఇటుకల పండగ సందర్భంగా గిరిజన సాంప్రదాయ మైన పజేర్ ద్వారా వచ్చిన నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం ఆధ్వర్యంలో వచ్చి పోవు వాహన చోదకులకు ప్రయాణికులకు పంపిణి చేశారు. ఉదయం 8 గంటల నుంచే ప్రారంభమైన ఈ కార్యక్రమానికి స్థానికులు, ప్రయాణికులు విశేషంగా స్పందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ ఏడాది ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా రహదారులపై ప్రయాణించే ప్రజలు వాహనచోదకులకు ఈ , చల్లని పానీయాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ నేపథ్యంలో నిమ్మరసం మజ్జిగ పంపిణీ ద్వారా కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టమని చెప్పారు. వచ్చే సోమవారం కూడ కిలగడ ప్రధాన రహదారి లో ఈ కార్యక్రమం చెప్పడతామన్నారు. ఈ కార్యక్రమం లో దారేల గ్రామ పెద్దలు చిట్టి లోహితాసుడు పాంగిమత్యరాజు కాంతరి యువరాజు పాంగి యువరాజు



చవిటియ దామోదరం మహిళలు పాంగి. తులసి, చెట్టి సంతమ్మ కాంతారి నాగ లక్ష్మి, కూడ మీనాక్షి, కూడ లక్ష్మి కూడ, మాదివమ్మా చెట్టి, చినసంతమ్మ కూడ గొప్పమ్మా పుణ్యవతి పాంగి పద్మావతి చెట్టి పద్మావతి సమారెడ్డి, లక్ష్మి మజ్జి, లక్ష్మి మజ్జి కొండమ్మ, సమారెడ్డి నిలమ్మ చెట్టి కళ్యాణి పాంగి పుష్పవతి దారెల గ్రామ పెద్దలు మహిళలు అధిక్య సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు, ప్రయాణికులు వాహన చోదకులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.



## రైతుబజారు నిర్మాణ పనులు పూర్తి

- మొత్తం వంద దుకాణాలు
- రైతులకు 72, డ్వాక్రా సంఘాలకు 25, దివ్యాంగులకు మూడు...
- మొత్తం 220 మంది దరఖాస్తు
- అర్హులకు లాటరీ ద్వారా షాపుల కేటాయింపు




**అనకాపల్లి , మే 09 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి వాసులు, చుట్టు పక్కల గ్రామాల్లో కూరగాయలు పండించే రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతుబజారు ఎట్టకేలకు సిద్ధమైంది. ఎన్టీఆర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఈ రైతుబజారులో మొత్తం వంద షాపులు వున్నాయి. పనులన్నీ పూర్తికావడంతో వారం రోజుల్లో ప్రారంభించే అవకాశం వుందని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనకాపల్లికి రైతుబజారు మంజూరు చేసినప్పటికీ దానిని ఏర్పాటు చేయడంలో అప్పటి పాలకులు శ్రద్ధ చూలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఆర్డీవో షేక్ ఆయీషాలు రైతుబజారు ఏర్పాటు కోసం ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఖాళీగా ఉన్న బ్లాకులను పరిశీలించారు. నాగదుర్గమ్మ ఆలయానికి ఎదురుగా చాలా కాలం నుంచి నిరుపయోగంగా ఉన్న 17, 18 బ్లాకుల్లో రైతుబజారు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అప్పటికే ప్రభుత్వం మంజూరు చేసిన రూ.14.5 లక్షలతో గత ఏడాది డిసెంబరులో అభివృద్ధి పనులు చేపట్టారు. నిధులు చాలకపోవడంతో విద్యుద్దీకరణ, ఇతర పనులు చేపట్టలేదు. ప్రభుత్వం మళ్లీ నిధులు మంజూరు చేయడంతో విద్యుత్ వైరింగ్, ఆర్వో ప్లాంట్‌కు రూ.9.5 లక్షలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12.5 లక్షలు ఖర్చు చేసి, వారం రోజుల క్రితం పనులు పూర్తిచేశారు. మొత్తం వంద షాపులను సిద్ధం చేశారు. వీటిలో 25 షాపులను డ్వాక్రా సంఘాలకు, మూడింటిని దివ్యాంగులకు, మిగిలిన 72 షాపులను రైతులకు కేటాయించనున్నారు. ఆయా వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా.. 150 మంది రైతులు, 50 వరకు డ్వాక్రా సంఘాలు, 20 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్నారని మార్కెటింగ్ శాఖ ఏడీ అశోక్‌కుమార్ తెలిపారు. వీటిని పరిశీలించి అర్హుల జాబితాను తయారు చేసి, అనంతరం లాటరీ పద్ధతిలో షాపులను కేటాయిస్తామని చెప్పారు. రైతుబజారు నిర్మాణ పనులు పూర్తయిన విషయాన్ని ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, వారం రోజుల్లో ప్రారంభించే అవకాశం వుందని ఆయన వెల్లడించారు.

## మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం : ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా

**చింతపల్లి , మే 09 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని స్థానిక ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. తమ్మంగుల పంచాయతీ పూతికమెట్టలో భార్య కోనెను హత్య చేసిన భర్త కొర్ర రామారావుకి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పు ఖరారు చేయడం వెనుక పోలీసుల కృషి ఉందన్నారు. ఈ తీర్పు మహిళలను వేధించే వ్యక్తులకు కనువిప్పు కలిగిస్తుందన్నారు. మహిళలను వేధించినా.. హత్యచేసినా.. శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు.



ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో శక్తి బృందాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎస్‌హెచ్‌వో, మహిళా కానిస్టేబుళ్లు వారపు సంత, కళాశాల పరిసరాల్లో గస్తీ నిర్వహిస్తున్నారన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. గిరిజన ప్రాంతంలో గంజాయిని పూర్తి స్థాయిలో కట్టడి చేశామన్నారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయి సాగును శతశాతం నియంత్రించామన్నారు. ప్రస్తుతం ఒడిశా నుంచి గిరిజన ప్రాంతం మీదుగా మైదాన ప్రాంతాలకు గంజాయి రవాణ జరుగుతుందన్నారు. గంజాయి రవాణపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. గంజాయి రవాణకు ఆదివాసీలు దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో చింతపల్లి ఎస్ఐ ఎం.వెంకటరమణ, అన్నవరం ఎస్ఐ కె.సాయిరామ్ పాల్గొన్నారు.

# పీఏసీఎస్‌ల ఉద్యోగులకు వరాలు

- మూల వేతనంపై 20 శాతం పెంపు
- గ్రాట్యుటీ రెట్టింపు
- రూ.5 లక్షల కవరేజీతో ఆరోగ్య బీమా
- కొత్త హెచ్ఆర్ పాలసీ అమలు




**చోడవరం , మే 09 ( మనం న్యూస్ ) :** ఏళ్ల తరబడి అరకొర వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న సహకార సంఘాల ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం వరాలజల్లు కురిపించింది. మెరుగైన వేతనాల పెంపు పాలసీ అమలుకు అనుమతి ఇవ్వడంతో పాటు ఉద్యోగులకు గ్రాట్యుటీ, ఆరోగ్య బీమా పరిమితిని కూడా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జీవోఆర్‌టీ నంబరు 322 జారీ చేసింది. వేతనాల పెంపు ఈ నెల ఒకటో తేదీ నుంచే అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో సహకార సంఘాల ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 98 సహకార సంఘాల్లో సుమారు 330 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల మాదిరిగా వీరికి పీఆర్‌సీ వర్తించదు. సహకార సంఘాల్లో నిర్వహించిన వివిధ రకాల లావాదేవీలు.. అంటే రైతులకు రుణాల పంపిణీ, ఎరువులు, పురుగు మందుల విక్రయం, ధాన్యం సేకరణ వంటి ద్వారా వచ్చే ఆదాయంలో నుంచే వేతనాల చెల్లింపు జరుగుతుంది. దీంతో ఏళ్ల తరబడి ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ వీరి వేతనాలు 'గొర్రె తోక బెత్తెడు' అన్న చందంగా వుంటున్నాయి. సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాల పెంపుతోపాటు, గ్రాట్యుటీ, ఇతర సమస్యలు పరిష్కరించడానికి 2018లో తెలుగుదేశం హయాంలో అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం నియమించింది. సహకార సంఘాల లావాదేవీలు, ఆదాయవ్యయాలు, ఉద్యోగుల వేతనాలు, ఇతర అంశాలపై అధ్యయనం చేసిన కమిటీ.. సహకార ఉద్యోగులకు వేతనాలు పెంచాలని నివేదిక ఇచ్చింది. ఈ సమయంలో వైసీపీ అధికారంలోకి రావడంతో టీడీపీ హయాంలో వేసిన కమిటీ నివేదికను పక్కనపెట్టి, హెచ్ఆర్ పాలసీని అమలు చేస్తామంటూ జీవో నంబరు 36 విడుదల చేసింది. కానీ ఐదేళ్లపాటు అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతిగా వుండడంతో వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ పెంచాలని, ఆరోగ్య బీమాను అమలుచేయాలని, తదితర డిమాండ్లతో మూడు నెలల క్రితం ఆందోళనబాట పట్టారు. దీంతో సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం.. సహకార ఉద్యోగుల దీర్ఘకాల డిమాండ్లలో కొన్నింటిని ఆమోదిస్తూ జీవోను విడుదల చేసింది. దీనిప్రకారం రెగ్యులర్ ఉద్యోగులకు మూల వేతనంలో 20 శాతానికి సమానంగా అదనపు వేతనం అందుతుంది. ఈ పెంపును ప్రత్యేక భాగంగా పరిగణించి మూలవేతనంలో కలపకూడదని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు రూ.2 లక్షలుగా ఉన్న గ్రాట్యుటీని రూ.4 లక్షలకు పెంచింది. ప్రతి ఉద్యోగికి రూ.5 లక్షల కవరేజీతో సామూహిక ఆరోగ్య బీమా పథకం అమలవుతుంది. ఇప్పటి వరకు ఇది రూ.2 లక్షలుగా వుంది. బీమా ప్రీమియంలో ఉద్యోగి 30 శాతం, సంబంధిత సహకార సంఘం 35 శాతం, డీసీసీబీ 35 శాతం భరించాల్సి వుంటుంది. పీఏసీఎసల రుణ, రుణేతర కార్యకలాపాల ద్వారా వచ్చే నిధుల నుంచి ఉద్యోగులకు ఈ ప్రయోజనాల ఖర్చును భరించాలి. కొత్త హెచ్ ఆర్ పాలసీ ప్రకారం ప్రతి ఉద్యోగి వివరాలు ఆన్‌లైన్ కావడంతో పాటు సంఘాల్లో కొత్త నియామకాలకు సంబంధించి జిల్లాస్థాయి కమిటీ ఆమోదం పొందవలసి ఉంటుంది. కొత్తగా విధుల్లో చేరిన ఉద్యోగికి కోడ్ నంబర్ కేటాయించడం దగ్గర నుంచి పూర్తి వివరాలు అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. ఉద్యోగుల సర్వీసు వివరాలు, పేస్కేల్, ఇతర వాటి ఆధారంగా సహకార ఉద్యోగులకు రాష్ట్రస్థాయిలోనే వేతనాలు ఖరారు చేసి అమలు చేయనున్నారు. దీనివల్ల సహకార సంఘాల ఉద్యోగుల వేతనాల్లో వ్యత్యాసాలు వుండవు.


## అల్లూరి జిల్లా లో సరిపడ గ్యాస్ నిల్వలు

జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ



**అల్లూరి జిల్లా ( పాడేరు ) , మే 09 ( మనం న్యూస్ ) :** గ్యాస్ వినియోగదారులు వినియోగం కోసం, జిల్లాలోని గ్యాస్ వినియోగదారులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ తిరుమాని శ్రీపూజ ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ సిలిండర్ల సరఫరాపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఆమె కోరారు. జిల్లాలో సరిపడ గ్యాస్ సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఎటువంటి కొరత లేదని ఓటిపి ఉన్నవారికి ప్రతిఒక్కరికి పంపిణీ, గ్యాస్ బుక్ చేసుకుని, తమ మొబైల్ ఫోన్‌కు ఓటిపి వచ్చిన వినియోగదారులందరికీ ఖచ్చితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరుగుతుంది. వినియోగదారులకు సూచన, ఓటిపి వచ్చిన ప్రతి ఒక్కరూ నిశ్చింతగా తమ గ్యాస్‌ను డెలివరీ తీసుకోవాలని, పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.


## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**విశాఖ క్రైమ్ , మే 09 ( మనం న్యూస్ ) :** విశాఖలోని జోడుగుళ్లపాలెం బీచ్ వద్ద శనివారం 35 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదు.

# సొంతింటి కల సాకారం..పేదల గృహ నిర్మాణాలకు కదలిక

- పీఎంఏవై కింద రాష్ట్రానికి 2.5 లక్షల ఇళ్లు
- జిల్లాకు 15 వేలు మంజూరయ్యే అవకాశం
- సొంత స్థలం ఉన్న వారికి ప్రాధాన్యం
- వచ్చే నెలలో లబ్ధిదారుల ఎంపిక



**అనకాపల్లి , మే 09 ( మనం న్యూస్ ) :** సొంత ఇల్లు నిర్మించుకోవాలని ఆశతో ఎదురు చూస్తున్న పేదల కల సాకారం కానుంది. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేసింది. ఇందులో సుమారు 15 వేల ఇళ్లు అనకాపల్లి జిల్లాకు కేటాయిస్తారని అధికారవర్గాల సమాచారం. వచ్చే నెలలో లబ్ధిదారుల ఎంపిక జరగనున్నది. గత వైసీపీ ప్రభుత్వం పేదలకు స్థలాలతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని హామీలు గుప్పించింది. పలుచోట్ల వేసిన లేఅవుట్ ప్రాంతాలు నివాసానికి యోగంగా లేకపోవడంతో లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోవడానికి ముందుకు రాలేదు. మరికొంతమంది ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు చాలవంటూ ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆపేశారు. కొన్నిచోట్ల ఇళ్ల నిర్మాణం తామే చేపడతామంటూ వైసీపీ నేతలు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి, లబ్ధిదారుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేశారు. పునాదుల వరకు నిర్మాణం చేపట్టిన తరువాత గిట్టుబాటు కావడం లేదంటూ చేతులెత్తేశారు. అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, సబ్బవరం మండలాల్లో అసంపూర్తి ఇళ్లు అధికంగా దర్శనమిస్తున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొనేందుకు గత ఏడాది ఎస్సీ, బీసీ అదనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేల చొప్పున మంజూరు చేసింది. సుమారు రెండు వేల మంది అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద రాష్ట్రానికి 2.5 లక్షల గృహాలు మంజూరు చేసింది. ఇందులో అనకాపల్లి జిల్లాకు సుమారు 15 వేల ఇళ్లు కేటాయించే అవకాశం వుందని గృహనిర్మాణ సంస్థ అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమకు సొంత గూడు లేదని, ప్రభుత్వం పక్కా ఇళ్లు మంజూరు చేయాలంటూ జిల్లా వ్యాప్తంగా ఇంతవరకు 45,354 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఎక్కువ మంది అనకాపల్లి, చోడవరం, మాడుగుల మండలాలకు చెందిన వారు వున్నారు. అత్యల్పంగా కశింకోట, మునగపాక మండలాల నుంచి దరఖాస్తులు అందాయి. సొంత స్థలం ఉండి, ఇంటిని నిర్మించుకునేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఇళ్లు మంజూరు చేయనున్నట్టు గృహ నిర్మాణ సంస్థ పీడీ శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో పక్కా ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపామని, ఆమోదం లభించిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక చేపడతామని ఆయన చెప్పారు.

# సరికొత్త ఆధ్యాత్మిక ఆకర్షణగా త్రిశూల్..!!

## - ఔరా అంటున్న పర్యాటకులు
## - విశాఖ సిగలో మరో అద్భుతం

**ఆనందపురం , మే 09 ( మనం న్యూస్ ) :** విశాఖ నగర పర్యాటక మణిహారమైన కైలాసగిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన 65 అడుగుల డమరుకంతో కూడిన మహా త్రిశూల్ ప్రారంభోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన కైలాసగిరిలో ప్రత్యేక పూజలు, శివనామస్మరణల మధ్య త్రిశూల్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఉదయం మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం త్రిశూల్‌కు వైదిక పద్ధతుల్లో పూజలు చేపట్టారు. రాష్ట్ర మున్సిపల్ మరియు పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం. భరత్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు శ్రీ విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, బండారు సత్యనారాయణమూర్తి, శ్రీమతి లోకం నాగమాధవి, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ ఎన్. తేజ్ భరత్, ఐఏఎస్ తదితరులు పాల్గొని త్రిశూల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పర్యాటక రంగం ద్వారా ఆదాయం పెరగడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయని పేర్కొన్నారు. కైలాసగిరిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని అత్యున్నత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తోందన్నారు. త్రిశూల్ నిర్మాణం వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కలగా ప్రారంభమై,



ఈరోజు సాకారమైందని కొనియాడారు. కైలాసగిరిపై ఏర్పాటు చేసిన ఈ త్రిశూల్ భవిష్యత్తులో విశాఖ పర్యాటకానికి ప్రత్యేక చిహ్నంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ నగర నలుమూలల నుంచి కనిపించేలా త్రిశూల్ నిర్మాణం చేపట్టడం ప్రత్యేక ఆకర్షణగా మారిందన్నారు. కైలాసగిరి అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. బలమైన గాలుల తీవ్రతను తట్టుకునేలా త్రిశూల్ నిర్మాణం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో శివనామస్మరణతో కైలాసగిరి మారుమోగింది. త్రిశూల్ నమూనాలతో పలువురు భక్తులు, కళాకారులు ఆకట్టుకున్నారు.

దీంతో కైలాసగిరి ప్రాంగణంలో సరికొత్త ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో విశాఖను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో భాగంగానే 65 అడుగుల డమరుకంతో కూడిన త్రిశూల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. కైలాసగిరిని కేవలం పర్యాటక కేంద్రంగానే కాకుండా ఆధ్యాత్మికతను ప్రతిబింబించే క్షేత్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్ఈ రాంబాబు, డీఎఫ్‌వో శిరీష, సీఏవో హరిప్రసాద్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, అన్నమయ్య ట్రస్ట్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఈ నెల 15 న పారా రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు

**విజయనగరం , మే 09 ( మనం న్యూస్ ) :** పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 న కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్విమ్మింగ్ పూల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 8 వ జూనియర్, సబ్ జూనియర్ పారా స్విమ్మింగ్ పోటీలు జరుగనున్నాయని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.దయా నంద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ...ఈ పోటీలకు 2009 నుండి 2014 లోపు జన్మించినవారు మాత్రమే అర్హులని అన్నారు. ఈ పోటీల్లో స్త్రీ, పురుష విభాగాలకు సంబంధించి 50, 100, 200 మీటర్లు ఫ్రీ స్టైల్, 50, 100 మీటర్లు బ్యాక్ స్ట్రోక్, 50, 100 మీటర్లు బ్రెస్ట్ స్ట్రోక్, 50, 100 మీటర్లు బటర్ ఫ్లై, 200 మీటర్లు ఇండివిడ్యువల్ మెడ్లీ, మిక్స్డ్ 4ఐ100 మీటర్లు ఫ్రీ స్టైల్ రిలే, మిక్స్డ్ 4ఐ50 మీటర్లు మిడ్లీ రిలే పోటీలు ంటాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని అన్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి అర్హత, ఆసక్తి ఉన్న పారా స్విమ్మింగ్ క్రీడాకారులు వెంటనే పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇతర వివరాలు కోసం 9849377577 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## పాడేరులో తొలగని గ్యాస్ కష్టాలు!



### - పాడేరులోని ఐటీడీఏ నిర్వహిస్తున్న ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం

**పాడేరు , మే 09 ( మనం న్యూస్ ) :** జిల్లా కేంద్రం పాడేరులో వంట గ్యాస్ ఇక్కట్లు తొలగక వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. వారం క్రితం వరకు చమురు, గ్యాస్ కొరత సమస్యలుండేవి. ప్రస్తుతం డీజిల్, పెట్రోల్‌కు పెద్దగా సమస్య లేకపోగా గ్యాస్‌కు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వాణిజ్య గ్యాస్ సరఫరా పూర్తిగా నిలిచిపోగా వంట గ్యాస్ సైతం గడువు నాటికి అందడం లేదని వినియోగదారులు అంటున్నారు. వాస్తవానికి గతంలో 21 రోజులు గడువు ఉండే గ్యాస్ బుకింగ్‌ను కొరత నేపథ్యంలో 45 రోజులకు గడువు పెంచిన సంగతి తెలిసిందే. అయితే వాస్తవానికి గ్యాస్ బుకింగ్ చేసుకున్న వారికి 45 రోజుల గడువు ముగిసిన తర్వాత సైతం ఓటీపీలు రావడం లేదు. ఒక్కో మారు 50 రోజులు లేదా 60 రోజులు సమయం పడుతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ పరిస్థితి జిల్లా కేంద్రం పాడేరులో మాత్రమే నెలకొనగా.. జిల్లాలో ఇతర ప్రాంతాల్లో వంట గ్యాస్‌కు పెద్దగా ఇబ్బందులు తలెత్తకపోవడం గమనార్హం. జిల్లా కేంద్రం పాడేరులో ప్రతి ఏడాది మే నెలలో జరిగే మోదకొండమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏడాది స్థానిక వినియోగదారులకు అదనపు బండను ఇచ్చేవారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో బుకింగ్ చేసుకున్నవే సమయానికి అందక పోవడంతో ఉత్సవాల అదనపు బండ ఇస్తారా? లేదా? అనే దానిపై స్పష్టత లేకుండా పోయింది. అలాగే అధికారులు సైతం దీనిపై ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో వినియోగదారుల్లో అయోమయం నెలకొంది. జిల్లాలో ఎక్కడా లేని గ్యాస్ కొరత పాడేరులోనే నెలకొనడంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 17 గ్యాస్ ఏజెన్సీలుండగా.. వాటిలో 1,10,516 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో జిల్లా కేంద్రం పాడేరు మొత్తం 22,015 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ గ్యాస్ కనెక్షన్లకు ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ సిలిండర్లు సరఫరా అవుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఒకటే గ్యాస్ ఏజెన్సీ ఉ ండడంతో గ్యాస్ సరఫరాగా సమస్యగా మారిందని వినియోగదారులు అంటున్నారు. ఆయా కనెక్షన్లకు తగ్గట్టుగా ఆయిల్ కంపెనీ నుంచి గ్యాస్ బండలు సరఫరా కావడం లేదని అంటున్నారు. దీంతో స్థానిక వినియోగదారులకు సకాలంలో గ్యాస్ అందని పరిస్థితులు కొనసాగుతున్నాయని పలువురు అంటున్నారు. ఉన్నతాధికారులు దీనిపై సమగ్ర విచారణ చేపట్టి వినియోగదారుల గ్యాస్ కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లాలో గ్యాస్ సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ కొరతపై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. జిల్లాలో వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగానే గ్యాస్ సిలిండర్ల నిల్వలున్నాయన్నారు. వినియోగదారులందరికీ గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. గ్యాస్ బుకింగ్ చేసుకున్న వారికి ఓటీపీలు వస్తాయని, ఓటీపీలు వచ్చే వారికి కచ్చితంగా గ్యాస్ ఇస్తారన్నారు. ఎక్కడైనా గ్యాస్‌కు ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ శ్రీపూజ పేర్కొన్నారు.

# ఐటీకి మౌలిక వసతులు

## - కాపులుప్పాడ, రుషికొండ, మధురవాడ ప్రాంతాల్లో రహదారుల విస్తరణ



**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నంలో ఐటీ సంస్థలకు అవసరమైన మౌలిక వసతులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఐటీ సంస్థలకు ఇబ్బడిముబ్బడిగా భూములు కేటాయిస్తున్న ప్రభుత్వం...వాటి నిర్మాణాలు పూర్తయితే ఆయా మార్గాల్లో ఉద్యోగుల రాకపోకలు పెరుగుతాయని, అందుకు తగ్గట్టుగా ముందుగానే ఆ ప్రాంతాల్లో రహదారులు విస్తరించాలని వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీలను ఆదేశించింది. కాపులుప్పాడ, రుషికొండ, మధురవాడ ప్రాంతాల్లో ఇప్పటికే 30కి పైగా ఐటీ సంస్థలు నడుస్తుండగా, పది వేల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరంతా ఎక్కువగా మధురవాడ, రుషికొండ మార్గంలోనే రాకపోకలు సాగిస్తున్నారు.

తాజాగా కాపులుప్పాడ ఐటీ లేఅవుట్‌లో రుషికొండ హిల్ నంబరు 3పై పెద్ద సంస్థలకు భూములు కేటాయించారు. అధికారుల లెక్కల ప్రకారం కొత్తగా 63 కంపెనీలు రానున్నాయి. ఇప్పుడున్న ఉద్యోగులు, కొత్త కంపెనీల్లో లభించే ఉద్యోగాలతో కలిపి మొత్తం 1.2 లక్షల మంది ఆయా ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తారని అంచనా. ప్రస్తుతం ఇన్ఫోసిస్, కాండ్యుయెంట్, సింబయోసిస్, మహతి టెక్నాలజీస్, సాఫ్ట్ సోల్, కలర్ చిప్స్, క్లోవ్ టెక్నాలజీస్, సాంఖ్య టెక్నాలజీస్, సైయెంట్, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీలకు పది వేల ముంది వస్తున్నారు. త్వరలో టీసీఎస్, రహేజా సంస్థలు చెరో పది వేల మందికి హిల్ 3పైనే ఉపాధి కల్పించనున్నాయి. ఇటు చూసుకుంటే కాగ్నిజెంట్ 25 వేల మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. అదే విధంగా ఫ్లూయెంగ్ గ్రిడ్, మదర్‌సన్, సిఫీ తదితర సంస్థలు పనుల ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. కాపులుప్పాడలో ఐటీ లేఅవుట్‌లో కూడా శరవేగంగా పనులు చేపట్టాలని ఏపీఐఐసీ సూచించింది. ఆయా సంస్థలన్నీ హామీ ఇచ్చిన ఉద్యోగ అవకాశాలు 2028 నాటికి కల్పించాలి. ఈలోగా ఆయా మార్గాలను విస్తరించాల్సి ఉంది. ఇందులో భాగంగా బోయపాలెం నుంచి కాపులుప్పాడ రహదారిని వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేస్తోంది. అదేవిధంగా నేరెళ్లవలస నుంచి కొత్తవలస మార్గాన్ని కూడా వీఎంఆర్‌డీఏనే విస్తరిస్తోంది. ముఖ్యంగా ఐటీ పార్కులకు ఇటు జాతీయ రహదారితో, అటు భీమిలి బీచ్‌రోడ్డుతో అనుసంధానమైన ఉన్న రహదారులను విస్తరించనున్నారు. మరోవైపు భోగాపురం విమానాశ్రయం వైపు కూడా ఐటీ లేఅవుట్లు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని కూడా దృష్టిలో ఉంచుకొని కనెక్టివిటీ రహదారులను అభివృద్ధి చేయాలని అదనపు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# సేంద్రియ సాగుకు పెద్దపీట



**చింతపల్లి , మే 09 ( మనం న్యూస్ ) :** జిల్లాలో సేంద్రియ వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజులపాటు అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో అల్లూరి జిల్లాను ఆర్గానిక్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈమేరకు గిరిజన రైతులు సేంద్రీయ పద్ధతుల్లో పంటలను పండించేందుకు జిల్లా కలెక్టర్ టి. నిషాంతి వ్యవసాయ అధికారులతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. సేంద్రియ సాగులో భాగంగా గిరిజన రైతులను రసాయనిక ఎరువులను దూరం చేయడంతోపాటు భూసారం పెంపొందించేందుకు అవసరమైన పచ్చిరొట్ట ఎరువులను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది. కట్టె జనుము, పిల్లిపెసర, జీలుగు విత్తనాలు పంపిణీకి చర్యలు ప్రారంభించారు. ఎకరానికి 10-12 కిలోలు చొప్పున గరిష్ఠంగా ఐదు ఎకరాలకు విత్తనాలు పంపిణీ చేయనున్నారు. గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై అందజేయనున్నారు. జిల్లాలోని 11 మండలాలకు తొలివిడతగా కట్టె జనుము 612, జీలుగ 171, పిల్లి పెసర 163 క్వింటాళ్లను ఏపీసీడ్స్ ద్వారా పంపిణీ చేయనున్నారు. పచ్చిరొట్ట ఎరువులతో పంటలకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయి. మితిమీరిన రసాయన ఎరువుల వాడడంతో భూముల్లో పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తున్నాయి. భూసారం తరిగిపోయి, పోషకాల లోపం, చీడపీడలు తాకిడి పెరిగిపోతోంది. ఈ సమస్యలన్నింటిని అధిగమించేందుకు తక్కువ ఖర్చుతో పచ్చిరొట్ట పైరు ప్రధాన భూమిక పోషిస్తోంది. పచ్చిరొట్ట పెంపకంతో భూసారం పెరుగుతోంది. రానున్న ఖరీఫ్‌కి రైతులు వేసవి దుక్కులు చేసుకుని పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు చల్లుకొని భూమిలో కలియదున్నుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఈవారంలోనే పచ్చిరొట్ట ఎరువు నాట్లు వేసుకోవాలి. సాధారణ దిగుబడి రావడానికి కనీసం 45 రోజులు పడుతోంది. పూత దశలో కలియ దున్నినపుడు అత్యధికంగా పొలాల్లో భూసారం పెరుగుతోంది. పొలంలో నీరు చేరిన వెంటనే పచ్చిరొట్ట పైరును కలియదున్నడం పూర్తిచేయాలి. జీలుగ: ఎకరాకు 12-15 కిలోల విత్తనం అవసరం. ఈ మొక్కలు వేర్ల మీద నత్రజని నిల్వ చేసే బుడిపెలు కలిగివుంటాయి. 50-55రోజుల్లో కలియదున్నాలి. టన్ను పచ్చిరొట్ట ఎరువు నుంచి సుమారు 5 కిలోల నత్రజని, 0.6 శాతం భాస్వరం, 1.2శాతం పొటాష్ ఇస్తోంది. కట్టె జనుము: ఎకరానికి 10-15 కిలోల విత్తనం అవసరం. పూతదశలో 45-50 రోజులకు కలియదున్నాలి. ఒక టన్ను నుంచి 4కిలోల నత్రజని, 0.5శాతం భాస్వరం, 1.8శాతం పొటాష్ లభిస్తుంది. పిల్లిపెసర: ఎకరానికి 5-6 కిలోల విత్తనం అవసరం. పూతదశ 50-55 రోజుల్లో కలియదున్నాలి. ఒక టన్ను పచ్చిరొట్ట నుంచి 7.2కిలోల నత్రజని, ఒకకిలో భాస్వరం, 5.3కిలోల పొటాష్ లభిస్తోంది. గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై ప్రభుత్వం పచ్చిరొట్ట కిట్లను అందజేస్తుంది. రైతు కిలోకి 10శాతం ధర మాత్రమే చెల్లించాలి. రైతు సేవా కేంద్రాలకు ఐదు రోజుల్లో పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు రానున్నాయి. రైతులు ఆధార్ కార్డు, పాస్ పుస్తకం నఖలు తీసుకొచ్చి పచ్చిరొట్ట విత్తనాలు తీసుకోవచ్చు. విత్తనం తీసుకున్న వెంటనే నాట్లు వేసుకోవాలి.

# కాశీబుగ్గలో కలకలం..యువకుడిపై చాకుతో దాడి



**పలాస , మే 09 ( మనం న్యూస్ ) :** కాశీబుగ్గలోని ఓ మొబైల్‌షాపులో పనిచేస్తున్న యువకుడిపై ఇద్దరు వ్యక్తులు చాకుతో దాడిచేసిన ఘటన కలకలం రేపింది. ప్రాణాపాయస్థితిలో ఉన్న ఆ యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇరు కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ వ్యవహారమే ఈ ఘటనకు కారణమని పోలీసులు నిర్ధారించారు. ఇందుకు సంబంధించి సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాశీబుగ్గ కేటీ రోడ్డులోని ఓ మొబైల్‌షాప్‌లో పనిచేస్తున్న లోలుగు ఈశ్వరరావు అనే యువకుడ్ని రాజమ్మకాలనీకి(29వ వార్డు) చెందిన రాజాం తిరుపతిరావు, కోడ సురేష్ బయటకు పిలిచి వాగ్వాదానికి దిగారు. అనంతరం ఆయన్ను బయటకు ఈడ్చి.. మెడపై చాకుతో దాడిచేశారు. తర్వాత వారిద్దరూ కాశీబుగ్గ పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోయారు. కాగా.. రక్తపుమడుగులో ఉన్న ఈశ్వరరావును మొబైల్‌షాపు యాజమాని, స్థానికులు పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం.. మెరుగైన వైద్యం కోసం టెక్కలిలోని జిల్లా కేంద్రాసుపత్రికి రిఫర్ చేశారు. సీఐ వై.రామకృష్ణ ఆసుపత్రికి చేరుకుని బాధితుడి నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. ఆయన చెప్పిన వివరాల మేరకు ఇరు కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ వ్యవహారమే ఈ సంఘటనకు కారణమని స్పష్టమవుతోంది. ఈశ్వరరావు, ఆయనపై దాడి చేసిన తిరుపతిరావు.. ఇద్దరూ 29వ వార్డు రాజమ్మకాలనీకి చెందిన వారే. తిరుపతిరావుకి దగ్గర బంధువైన ఓ బాలికకు.. ఈశ్వరరావు సోదరుడు మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోంది. తిరుపతిరావు కుటుంబ సభ్యులు కొన్నాళ్ల కిందట వారిద్దరినీ మందిలించినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో ఆ బాలికకు మరొకరితో పెళ్లి చేయాలని నిర్ణయించారు. అందుకు బాలిక అంగీకరించలేదు. ఈక్రమంలో ఇటీవల బాలిక తండ్రి గుండెపోటులో మృతి చెందాడు.

దీనికి ఈశ్వరరావు కుటుంబ సభ్యులే కారణమని భావించి.. వారిపై తిరుపతిరావు కక్ష పెట్టుకున్నాడు. ఈ క్రమంలో స్నేహితుడు కోడ సురేష్‌తో కలిసి శనివారం మొబైల్‌షాపులో పనిచేస్తున్న ఈశ్వరరావుతో వాగ్వాదానికి దిగాడు. ఆపై చాకుతో మెడపై కోసి... దాడి చేశారు.

ఈశ్వరరావు మృతి చెందాడని భావించి.. తిరుపతిరావు, సురేష్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సంఘటనతో పలాస-కాశీబుగ్గ జంటపట్టణాలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాయి. ఈశ్వరరావు మెడపై చాకుతో కోయడంతో గొంతుకు భాగం వరకూ గాటు పడింది. మరో సెంటిమీటరు లోపలకు దిగిఉంటే ప్రాణాపాయం జరిగి ఉండేదని వైద్యులు తెలిపారు. ఆస్పత్రి వద్దకు బాధితుడి తల్లిదండ్రులు, కాలనీ ప్రజలు పెద్దఎత్తున చేరుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రామకృష్ణ తెలిపారు.

# ఉపాధి కూలీలకు కానరాని వసతులు

**పాతపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** భగభగ మండే ఎండల ప్రభావంతో ఉపాధిహామీ కూలీలు విలవిల్లాడిపోతున్నారు. పనులు చేసేచోట నీడ, తాగునీరు తదితర సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వడదెబ్బ తగిలితే తక్షణమే కాపాడేందుకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు కూడా అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 4,31,457 జాబ్‌కార్డులు ఉన్నాయి. ఉపాధిహామీ వేతనదారులు 7,21,957 మంది ఉన్నారు. ప్రస్తుతం ఎండల ప్రభావంతో చాలామంది పనులకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో శనివారం 1,67,542 మంది వేతనదారులు మాత్రమే పనులకు వెళ్లారు. పాతపట్నం మండలంలో సుమారు 3,900 మంది వేతనదారులు చెరువుల్లో పూడికతీత, కాలువల శుభ్రం, మట్టి పనులు చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 5-30 నుంచి 10గంటల వరకు మధ్యాహ్నం 3నుంచి 6గంటల వరకు ఉపాధి కూలీలు పనులకు వెళ్తున్నారు. కాగా పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కనీస మౌలిక వసులు లేక వేతనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. ఎండ వేడికి ఉపాధి కూలీలు చెమటలు కక్కుతున్నారు. కాసేపు సేద తీరుదామన్నా నీడ లేదు. సమీపంలో చెట్లు ఉంటే కొంత పరవాలేదు. లేదంటే అంతే. జిల్లాలో చాలాచోట్ల ఉపాధిహామీ వేతనదారులు పనిచేసే చోట టెంట్‌లు కానీని, మెడికల్ కిట్‌లు గాని అందుబాటులో లేవు. దీంతో కూలీలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. తాగునీటి సౌకర్యం కూడా లేక అవస్థలు పడుతున్నారు. గ్రామ పంచాయతీల్లోని హెల్త్‌వెల్‌నెస్ కేంద్రాల్లో మెడికల్ కిట్‌లు ఉన్నా కూలీలకు అందుబాటులో ఉంచడం లేదు. ఓఆర్ఎస్, ఐయోడిన్, పారాసెటామాల్ మాత్రలు, దూది వంటివి సంబంధిత సబ్ సెంటర్ నుంచి తీసుకువెళ్లాలి. ఆ విధంగా క్షేత్రసహాయకులు చేయడంలేదు. గతంలో పనిచేసిన చోట ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచేవారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ చేసేవారు. ప్రస్తుతం కూలీలకు వడదెబ్బ



తగిలినా.... గునపాం, పార కళ్లకు తగిలి గాయాలైనా ప్రథమ చికిత్స అందించే పరిస్థితి లేదని వేతనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పని స్థలాల్లో తాగునీరు, విశ్రాంతి షెడ్లు, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు. ఉపాధిహామీ పథకంలో వేసవి కాలంలో పనిచేసే కూలీలకు గతంలో వేసవి అలవెన్స్‌లు ఉండేవి. మొత్తం కూలికి వచ్చే వేతనంలో ఫిబ్రవరి నెలలో 20శాతం, మార్చిలో 25శాతం, ఏప్రిల్ నెలలో 30శాతం అదనంగా అలవెన్స్‌లు ఇచ్చేవారు. అవాస ప్రాంతాలకు ఐదు కిలోమీటర్ల అవతల పనులు చేస్తుంటే కూలి మొత్తానికి 10 శాతం ప్రయాణ అలవెన్స్‌లు ఇచ్చేవారు. ప్రస్తుతం అలవెన్స్‌లు కూడా లేవని వేతనదారులు పేర్కొంటున్నారు. పనులు చేసిన ప్రదేశంలో నీడ లేక ఎండకు ఇబ్బందులు పడుతున్నాం. గతంలో టార్పాలిన్లు వేసి నీడ కల్పించే వారు. ఇప్పుడు మాత్రం నీడలేక అవస్థలు పడుతున్నాం. ప్రతిరోజు పనులను పరిశీలిస్తున్నాం. వేతనదారులు ఎండలో ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేస్తాం. పనిచేసే చోట మౌలిక వసతులతో పాటు ఫస్ట్‌ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

## ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ

### బంగారం, వెండితో పాటు రూ.40వేలు అపహరణ

**పలాస , మే 09 ( మనం న్యూస్ ) :** పలాస-కాశీబుగ్గ ము నిసిపాలిటీ పరిధి శ్రీనివాసనగర్‌లో నివాసం ఉంటు న్న ఉపాధ్యాయులు బనిసెట్టి హేమశంకర్ ఇంట్లో శుక్రవా రం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హేమశంకర్ తన భార్య విజయలక్ష్మితో కలిసి స్వగ్రామం మందసలో జరి గిన బంధువుల వివాహానికి శుక్రవారం మధ్యాహ్నం ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. శనివారం ఉదయం ఇంటి పైన ఉన్నవారు హేమశంకర్ ఇంటి తలుపుల తాళాలు బద్దలు కొట్టి ఉండడాన్ని గుర్తించి సమాచారం ఇచ్చారు. దీంతో వారు వెంటనే ఇంటికి చేరుకుని పరిశీలించి చోరీ జరిగినట్టు గుర్తించి కాశీబుగ్గ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్ఐ నర్సింహమూర్తి క్లూస్ టీమ్‌తో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. రెండు తులాల బంగారు ఆభరణాలు, రెండు కిలోల వెండి సామగ్రి, రూ. 40వేలు నగదు అహరించుకుపోయినట్టు గుర్తించా రు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. జీఎంఈ కాలనీలో గురువారం రాత్రి చోరీ జరిగినట్టు కాశీబుగ్గ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. మొగిలి అర్జున్ ఇంటిలో గురువారం రాత్రి దొంగలు చొరబడి ఏడు తులాల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి సామగ్రి అపహరించుకుపోయారు. అర్జున్ ఇంటి ఎదురుగా ఉన్న తన సోదరిడి ఇంటికి నిద్రించడానికి గురువారం రాత్రి 11 గంటల సమయంలో వెళ్లాడు. శుక్ర వారం తెల్లవారి అర్జున్ తన ఇంటికి వెళ్లేసరికి తలుపులు విరగ్గొట్టి ఉండడాన్ని గుర్తించాడు. అనంతరం బెడ్ రూములోని బీరువా విరగ్గొట్టి అందులో ఉన్న బం గారం, వెండి ఆభరణాలు దొంగలు అపహరించుకుపోవడాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న కాశీబుగ్గ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## పిజిసెట్‌కు 87.83 శాతం హాజరు

**అమరావతి , మే 09 ( మనం న్యూస్ ) :** ఎంఎ, ఎంకాం, ఎంఎస్సి కోర్సుల్లో ప్రవేశానికి ఉన్నత విద్యామండలి నిర్వహించిన ఏపిపిజిసెట్-2026కు 87.83 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.

8,9 తేదీల్లో రోజుల పాటు మూడు సెషన్లలో ఈ పరీక్ష జరిగిందని ఉన్నత విద్యామండలి కార్యదర్శి తిరుపతిరావు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 10,633 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 9,340 (87.83శాతం) మంది హాజరయ్యారని వెల్లడించారు.

## ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ప్రభుత్వ భూములా?



ఇటుక బట్టీ నిర్వహకుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయచంద్ర

**పార్వతీపురం, మే 09 ( మనం న్యూస్ ) :** అడ్డాపు శీల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 70/2లో ఉన్న సుమారు మూడున్నర ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్నాయని, ఇంతకన్నా దారుణం ఎక్కడైనా ఉందా? అని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఈ భూములను పరిశీలించారు. ఇక్కడ ఇటుకల బట్టీని నిర్వహిస్తున్న పొట్నూరు చిన్నతో మాట్లాడారు. ఈ భూమిని ఎవరు లీజుకు ఇచ్చారని ఎమ్మెల్యే ప్రశ్నించగా.. సీపీఎం నాయకుడు బంటుదాసు ఇచ్చారని, సంవత్సరా నికి రూ.10 వేలు చెల్లిస్తున్నానని, అది కూడా డబ్బులు ఉంటే ఇస్తానని, లేకపోతే లేదని చిన్న చెప్పాడు. అదే ప్రాంతంలో వెల్డింగ్‌షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని ప్రశ్నించ గా.. ప్రభుత్వ స్థలమని తాను షాపు పెట్టుకున్నానని, తనకు ఎవరూ చెప్పలేదని అన్నాడు. ప్రభుత్వ భూముల్లో దుకాణాలు పెట్టుకొనే వారికి ఏ విధంగా విద్యుత్ మీటర్లు మం జూరు చేశారని సంబంధిత అధికారులను ఫోన్‌లో ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు ఏ విధంగా లీజుకు ఇస్తారని, రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ప్రాం తాన్ని పూర్తిస్థాయిలో 48 గంటల్లో ఖాళీ చేయించాలని, లేదంటే తానే స్వయంగా రంగంలోకి దిగి ప్రజల ద్వారా తొలగిస్తామని స్పష్టం చేశారు. కార్య క్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బోను దేవి చం ద్రమౌళి, పీఏసీఎస్ అధ్యక్షుడు జి.చంద్రమౌళి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కోలా మధు, నాయకులు ఎం.వెంకటేష్, గణేష్, అక్కెన శివ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అడ్డాపుశీల రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో దుకాణాలు నిర్వహిస్తున్న వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి'కి ఫోన్‌లో చెప్పారు. ఇచ్చిన వ్యవధి లోపు ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయక పోతే రెవెన్యూ చట్టం ప్రకారం చర్యలు తీసు కుంటామన్నారు. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ భూములు లీజుకు ఇవ్వడం నేరమన్నారు. వారిపై కేసు నమోదు చేస్తామని జేసీ అన్నారు.

## రోజారాణి ఆశయ సాధనకు కృషి

**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** కార్మికోద్యమ నాయకురాలు రోజారాణి మృతి ఉద్యమానికి తీరని లోటని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి హెచ్.నర్సింగరావు, ఎవి.నాగేశ్వరరావు కోరారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తన సోదరుడిని పరామర్శించేందుకు హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వచ్చి, గత నెల 13న రామా టాకీస్ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన శ్రామిక మహిళా ఉద్యమ నేత, నర్సింగ్ రంగ నాయకురాలు రోజారాణి సంస్మరణ సభ శనివారం విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2003లో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో జరిగిన చారిత్రక ఉద్యమాల ఫలితంగా అనేక మంది ఉద్యోగులు పర్మినెంట్ అయ్యారని గుర్తుచేశారు. నేడు ఉద్యోగులను పర్మినెంట్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, థర్డ్ పార్టీ అంటూ ప్రభుత్వం విభజించి వారి ఐక్యతను దెబ్బతీస్తోందని వివరించారు. సాధారణ ఉద్యోగిగా నర్సింగ్ విభాగంలో చేరి ఒక్కో మెట్టూ ఎక్కుతూ నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్ స్థాయికి రోజారాణి ఎదిగారని కొనియాడారు.

# మొక్కుబడిగా వద్దు.. బాధ్యతగా పని చేయండి



**నరసన్నపేట , మే 09 ( మనం న్యూస్ ) :** 'నరసన్నపేట పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్దిదిద్దేందుకు పారిశుధ్య పనులపై మరింత పర్యవేక్షణ పెరగాలి. మొక్కుబడిగా కాకుండా బాధ్యతగా పనులు చేయాల'ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం నరసన్నపేటలోని జగన్నాథపురం, పెద్దపేట తదితర వీధుల్లో పారిశుధ్య పనులను కలెక్టర్ పరిశీలించారు. తూతూమంత్రంగా పారిశుధ్య పనులు చేపట్టడంపై అసహనం వ్యక్తం చేశారు. 'పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా చేతికి గ్లౌజులు వేసుకుని పనులు చేయాలి. దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలి. బయట చెత్త వేసేవారికి నోటీసులు జారీచేసి.. అపరాధ రుసుం విధించాల'ని పంచాయతీ అధికారులకు కలెక్టర్ సూచించారు. జగన్నాథపురంలో ఇంటింటా చెత్తసేకరణపై స్థానికులతో మాట్లాడారు. తడి, పొడిచెత్తలను వేర్వేరుగా ఇంటికి వచ్చిన గ్రీన్ అంబాసిడర్‌కు ఇవ్వాలని తెలిపారు. స్థానిక పారిశుధ్య కార్మికులనే గ్రీన్ అంబాసిడర్లుగా నియమించాలని డీపీవో స్వరూపరాణికి ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఆర్.వెంకట్రామన్, డీఎల్‌పీవో గోపీబాల, ఎంపీడీవోలు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా...ఫొటోలు, మార్కుల వివరాలతో విద్యా శాఖ వినూత్న ప్రచారం




**ఎలమంచిలి , మే 09 ( మనం న్యూస్ ) :** ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. ఎలమంచిలి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఆడారి ప్రణతి 593 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఇంకా కె.కోటపాడు మండలం చౌడువాడకు చెందిన తనకల ఉష 592, ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరుకు చెందిన కనిగిరి హరిణి, అచ్యుతాపురం మండలం ఎం.జగన్నాథపురం స్కూల్ విద్యార్థి ప్రకృతి తారకేశ్ 591 మార్కులు సాధించారు. మొత్తం మీద ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారిలో 247 మంది విద్యార్థులకు 570కిపైబడి మార్కులు వచ్చాయి. 2,962 మంది 500పైబడి మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వం పాఠశాలల్లో చదివి, 588పైబడి మార్కులు సాధించిన 12 మంది విద్యార్థుల ఫొటోలతో ఫ్లెక్సీలను తయారు చేయించి, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయించారు. వీరిలో ఇద్దరు మినహా మిగిలిన వారంతా బాలికలు వుండడం విశేషం. కాగా ఎలమంచిలిలోని బాలికల ఉన్నత పాఠశాలలో (హైస్కూల్ ప్లస్) ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన బాలికలందరూ ఉత్తీర్ణులయ్యారు. దీనికి సంబంధించి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినుల ఫొటోలతో ఫ్లెక్సీని మెయిన్ రోడ్డు జంక్షన్ వద్ద ఏర్పాటు చేశారు. వీటిని ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు



**కొత్తవలస , మే 09 ( మనం న్యూస్ ) :** కొత్తవలస పంచాయతీ రాజన్న కాలనీ వద్ద డంపింగ్‌యార్డు నిర్వహించ డం చట్ట విరుద్ధమని ఆ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నాయకుడు ఒబ్బిన సన్యాశినాయుడు ఆధ్వర్యంలో వారు శనివారం డంపింగ్ యార్డు వద్ద సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక్కడ డంపింగ్‌యార్డు నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవని కాలుష్య నియంత్రణాది కారులు తెలిపారన్నారు. అలాగే నివాస ప్రాంతాలకు 500 మీటర్ల దూరంలో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసుకోవలసి ఉ ండగా.. ఇక్కడ డంపింగ్‌యార్డు కాలనీకి 125 మీటర్ల దూరంలో మాత్రమే ఉందని తెలిపారు. డంపింగ్‌యార్డును తుర్లవాడలోని ఎరువుల కేంద్రానికి తరలించాలని, వ్యర్థాలను పారవేయడానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలని పంచాయతీ కార్యదర్శికి కాలుష్య నియంత్రణాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. రెవెన్యూ శాఖ కొత్తవలస సర్వే నెం.173లో డంపింగ్‌యార్డు కోసం స్థలం కేటాయించినా అనువుగా లేదని, అక్కడ చెత్త వేయడానికి పంచాయతీ సిబ్బంది నిరాకరిస్తున్నారని వారు తెలిపారు. ఇక్కడ నుంచి డంపింగ్‌యార్డును తరలించే వరకు తమ పోరాటం చేస్తామని ప్రకటించారు.

# ఘనంగా వీర అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ



**శ్రీకాకుళం, మే 09 ( మనం న్యూస్ ) :** నగర పరిధి తోటపాలెం కూడలి వద్ద ఉన్న విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) కార్యాలయ ఆవ రణలో శనివారం పదముదున్నర అడుగుల వీర అభయాంజనేయస్వామి విగ్రహావిష్కరణ ఘనం గా నిర్వహించారు. వీహెచ్‌పీ ఉత్తరాంధ్ర సహ కార్యదర్శి ఫల్గుణరావు దంపతులతో ప్రత్యేక పూజ లు, హోమం అనంతరం ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. ఎమ్మెల్యే గొండు శంకర్ వీరహనుమను దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. హిందూ సంప్రదాయా లను పరిరక్షించాలని కోరారు. భారీ విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంద న్నారు. వీహెచ్‌పీ ఉత్తర్రాంర్ర?ధ అధ్యక్షుడు వబిలి శెట్టి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ.. హిందూ సమా జ చైతన్యానికి ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరా జిల్లాలన్నారు. శ్రీనివాసానంద స్వామి అనుగ్రహ భాషణం చేశారు. కార్యక్ర మంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు ఎల్.ఆనంద రావు, ఉపాధ్య క్షులు గొద్దు భాస్కరరావు, శ్రీరంగం మధుసూ దనరావు, కార్యదర్శి చంద్రశేఖర్, టంకాల సూరప్పడు, భజరంగ్‌దళ్ ప్రాంతీయ సంయోజక్ రావాడ రాగశేఖర్, జిల్లా కన్వీనర్ కొయ్యాన కిరణ్ కుమార్, పీవీ శ్రీనివాస్, బాలాజీ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# మురుగు తీసే విధానంపై పారిశుద్ధ్య సిబ్బందికి ఎమ్మెల్యే క్లాస్



**శ్రీకాకుళం , మే 09 ( మనం న్యూస్ ) :** నగరంలో శనివారం అరుదైన సన్ని వేశం చోటు చేసుకొంది. నీలమ్మతల్లి ఉత్సవాలు జరగనున్న ప్రాంతాలైన గ్రనేటి వీధి, పెద్ద బరాటం వీధి, కోరాడ వీధుల్లో ఎమ్మెల్యే గొండు శంకర్ పర్యటించారు. కాలువల్లో మురికి, చెత్తా చెదారాలు ఉండడాన్ని గమనించి ఒక్కసారి రంగంలోకి దిగారు. కాలువ వద్దకు వెళ్లి అందులో ఉ న్న చెత్తను స్వయంగా చేతులతో తొలగించారు. కాలువ పక్క మోకా ళ్లపై కూర్చుని చెత్తను చేతులతో తీయడంతో పాటు కర్రను పట్టుకుని మురికిని తొలగించారు. దీంతో అక్కడ ఉన్నవారంతా ఒక్కసారి అవాక్కై.. వద్దని చెబుతున్నా ఆయ న రంగంలోకి దిగడంతో పారిశు ధ్య సిబ్బంది పరుగున వచ్చి ఆయన చేతిలో ఉన్న చెత్త ను తీసే కర్రను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య సిబ్బందికి క్లాస్ తీసు కున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వద్దని, పారిశుధ్య నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పండగల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్య లు చేపట్టాలని కమిషనర్ హెచ్.కూర్మారావుకు సూచించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిరంతర విద్యుత్, తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# అప్పన్నను దర్శించుకున్న సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్



**సింహాచలం , మే 09 ( మనం న్యూస్ ) :** ప్రముఖ సినీ గేయ రచయిత, జాతీయ చలనచిత్ర అవార్డు గ్రహీత కాసర్ల శ్యామ్ సింహాచలంలోని శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. 'బలగం' చిత్రంలోని "ఊరు పల్లెటూరు" గీతానికి గాను ఇటీవలే జాతీయ అవార్డును కైవసం చేసుకున్న ఆయన, క్షేత్రానికి చేరుకోగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన అంతరాలయం లో స్వామివారిని దర్శించుకుని, దర్శనానంతరం ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు వేద ఆశీర్వచనం అందజేశారు అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అప్పన్న స్వామివారి మహత్యాన్ని చాటిచెప్పేలా, భక్తుల మనసులను ఆకట్టుకునే అద్భుతమైన సంకీర్తనలు రాయాలని ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఆయనను కోరారు. ప్రధాన అర్చకుల కోరిక మేరకు, సింహాచల క్షేత్రంలో ఎంతో విశిష్టమైన "గిరి ప్రదక్షిణ" వైభవాన్ని వివరిస్తూ, భక్త జనరంజకమైన ఒక ప్రత్యేక గీతాన్ని త్వరలోనే రాస్తానని కాసర్ల శ్యామ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పి.ఆర్.ఓ నాయుడు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన : మంత్రి సంధ్యారాణి

**అమరావతి , మే 09 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డ తర్వాత రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం, ప్రజలకు భరోసా ఇచ్చేలా పరిపాలన అందుతోందని గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆమె గ్రీవెన్స్ నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఒకప్పుడు గంజాయి మాఫియా విస్తరించి యువత భవిష్యత్తును నాశనం చేసిందని, కూటమి ప్రభుత్వ చర్యలతో పరిస్థితులు పూర్తిగా మారాయని పేర్కొన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో గంజాయి తోటల స్థానంలో కాఫీ తోటలు విస్తరిస్తున్నాయని తెలిపారు. వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తుకొచ్చేదని, ఇప్పుడు గూగుల్, టీసీఎస్ వంటి అంతర్జాతీయ సంస్థలు గుర్తుకొస్తున్నాయని అన్నారు. విశాఖలో భారీ పెట్టుబడులతో టీసీఎస్ రావడం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు. అమరావతి నిర్మాణంపై విమర్శలు చేసే వారికి రైతుల త్యాగం అర్థం కాదన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

**విశాఖపట్నం , మే 09 ( మనం న్యూస్ ) :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దేవదాయ ధర్మాదాయ శాఖ వారు శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంనకు నాన్ హెరిడిటరి ధర్మకర్తల మండలిని నియమించడంతో శనివారం ధర్మకర్తల మండలి సభ్యులచే ఆలయ ఉపకమీషనరు & కార్యనిర్వహణాధికారిణి కె. శోభారాణి ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మకర్తలు అందరు కందుల నాగ రాజు నీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు కె. నాగరాజు ,చైర్మన్ జి. ఎల్లయ్య ,ధర్మకర్త టి. వేణి కుమారి, ఆర్. శైలజ, కె. స్వరూప రాణి, ఎస్. రామారావు,ఎన్. అప్పారావు, డి. శ్రీకాంత్, ఎం. నాగ సుధ, సిహెచ్. మంజుల, కె.కళావతి,కె. అనురాద, టి. నాగమణి,కె. శ్రీనివాస శర్మ, ప్రధాన అర్చక ఎక్స్ అఫిసియో మెంబర్,ఈకార్యక్రమములో పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీ భరత్ దక్షిణ నియోజక వర్గ శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ , పెందుర్తి నియోజక వర్గ శాసన సభ్యులు పి. రమేష్ బాబు, ఆలయ ఉపకమీషనర్



& కార్యనిర్వాహణాధికారిణి కె. శోభారాణి, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీరు సి.హెచ్.వి. రమణ, సహాయ కార్యనిర్వాహణాధికార్లు కె. రాజేంద్ర కుమార్, ఎన్. ఆనంద్ కుమార్ సహాయ ఇంజనీరు కె.ఎస్.ఎన్. మూర్తి, పర్యవేక్షకులు ఎం.వి. రమణ,కె.కనకరాజు ,కె. పద్మజ వేదపండితులు అర్చకులు పాల్గొన్నారు. సహస్ర తులసి పూజ శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవాలయం, బురుజుపేట, విశాఖపట్నంలో ప్రతి శనివారం శ్రీ అమ్మవారికి నిర్వహించు సహస్ర తులసి పూజ ఉదయం 8.00 గం..లకు నిర్వహించారు.




# కొఠారి గ్రామం వద్ద రోడ్డుపైనే చెత్త..ఇష్టారాజ్యంగా రహదారుల పక్కనే పారబోత

**ఇచ్ఛాపురం , మే 09 ( మనం న్యూస్ ) :** ఇంటింటా చెత్త సేకరణ పేరుతో గ్రామాలు శుభ్రం అవుతున్నాయే.. తప్ప రహదారులు మాత్రం దారుణంగా మారుతున్నాయి. రహదారుల పక్కన ఎక్కడ చూసినా చెత్తాచెదారాలు దర్శనమిస్తున్నాయి. చెత్తసంపద కేంద్రాలకు వ్యర్థాలను అసలు తరలించడం లేదు. చెత్త సంపద కేంద్రాలను అందుబాటులోకి తేవాలని పంచాయతీ కార్యదర్శులను అధికారులు ఆదేశిస్తున్నా.. ఫలితం లేకపోతోంది. చాలాచోట్ల చెత్తసంపద కేంద్రాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. జిల్లాలోని 912 పంచాయతీల్లో 18,91,087 మంది జనాభా ఉన్నారు. 733 చెత్త సంపద తయారీ కేంద్రాలు ఉన్నాయి. పంచాయతీల్లో చెత్త సేకరణకు 1759 ట్రైసైకిళ్లు, 107 ట్రాక్టర్లు సైతం సమకూర్చారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకూ గ్రామాల్లో ప్రతి ఇంటా చెత్త సేకరించాలి. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంపద కేంద్రాలకు తరలించాలి. 143 రకాల ప్లాస్టిక్ సామగ్రిని వేర్వేరు చేసి.. రీ సైకిల్ చేయాలి. అయితే ఒక్క చెత్త సేకరణతో చేతులు దులుపుకుంటున్నారు. గ్రామాల్లో ఉండే చెత్తను రోడ్లపైకి తెచ్చి పారబోస్తున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు చెత్తనిల్వలు పేరుకుపోయిన ప్రాంతాల్లో కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఈ క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి.. గ్రామాల్లో ఇంటింటా సేకరిస్తున్న వ్యర్థాలను చెత్త సంపద కేంద్రాలకు, డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు. జిల్లావ్యాప్తంగా 2,260 మంది క్లాప్‌మిత్రలను నియమించారు. ఇందులో ఇద్దరు చొప్పున ఇంటింటా చెత్త సేకరణ చేపట్టాలి. ఒక్కొక్కరు చొప్పున చెత్త సంపద కేంద్రాల వద్ద పనిచేయాలి. వీరికి నెలకు రూ.6వేల వేతనంగా నిర్ణయించారు. మునిసిపాలిటీల్లో చెత్త వాహనాల డ్రైవర్లకు రూ.18 వేల వేతనంగా నిర్ధారించారు. అయితే విధుల్లో చేరిన తరువాత రూ.12 వేలు మాత్రమే అందిస్తున్నారు. క్లాప్ మిత్రలు, డ్రైవర్లకు సక్రమంగా జీతాలు చెల్లించడం లేదు. దీంతో ఆ ప్రభావం పనులపై పడుతోంది. పనులు చేసేందుకు క్లాప్‌మిత్రలు ముందుకు రావడం లేదు. తొలుత ప్రభుత్వమే నేరుగా ఏజెన్సీ ద్వారా జీతాలు చెల్లిస్తామని చెప్పుకొచ్చింది. కానీ తరువాత పంచాయతీలకు ఆ బాధ్యతలు



అప్పగించింది. పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో కొన్నిచోట్ల వాహనాలు మూలకు వెల్లాయి. క్లాప్‌మిత్రలు సైతం మానేస్తున్నారు. గ్రామాల్లో ఇంటింటా సేకరించిన వ్యర్థాలను విధిగా చెత్త సంపద కేంద్రాలకు తీసుకెళ్లాలి. అవి వినియోగం లేని చోట మాత్రం డంపింగ్ యార్డులకు తరలించాలి. లేదంటే చర్యలు తప్పవు. ఇప్పటికే దీనిపై అన్ని మండలాల అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం.